కొనసాగుతున్న కులగణన



ఇబ్రహీంపట్నం: ముకునూరులో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్ చిత్రంలో జీపీ సెక్రటరి రాజ్‌కుమార్

- సమాచారం ఇచ్చేందుకు వెనుకాడుతున్న ప్రజలు
- పర్యవేక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలి
- ఎన్యుమరేటర్లకు సూచన

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో మూడో రోజు సోమవారం ప్రశాంతంగా జరిగింది. సర్వే ప్రక్రియను ఎప్పటికప్పుడు తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇదిలా ఉండగా.. కొన్ని కుటుంబాల యజమానులు ఎన్యుమరేటర్లకు సమాచారం ఇచ్చేందుకు నిరాకరించినట్లు సమాచారం. పట్నం మండలం 14 గ్రామాల్లో తొలి రోజు 290, రెండో రోజు 760, మూడో రోజు 709 ఇళ్లను సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు. పట్నం మున్సిపాలిటీలో మూడో రోజు 583 నివాసాల్లో ప్రక్రియ కొనసాగింది.

కడ్తాల్‌లో..

కడ్తాల్: కులగణన ముమ్మరంగా కొనసాగుతోంది. మండల పరిధి మైసిగండి, వాస్‌దేవ్‌పూర్, కర్కల్‌పహాడ్ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి, కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. సర్వే ప్రక్రియను ఎంపీడీఓ సుజాత పర్యవేక్షించారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: ఆమనగల్లు మండలంతో పాటు, మున్సిపాలిటీలో కులగణన చురుగ్గా కొనసాగుతోంది. కోనాపూర్‌లో సర్వే ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి ఆదిలక్ష్మి, మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారి వసంత పర్యవేక్షించారు.

దేశంలోనే ఆదర్శవంతమైన సర్వే

తలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) దేశంలోనే ఆదర్శవంతమైన సర్వేగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. తప్పులు లేకుండా సర్వేను నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. మూడో రోజైన సోమవారం మండల పరిధి పడకల్‌లో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీఓ శ్రీకాంత్‌తో కలిసి పరిశీలించారు. ఫారంలో ఏమైనా సందేహాలు ఉంటే.. నివృత్తి చేసుకొని పూరించాలని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి, సమగ్ర సమాచారం ఇవ్వాలని కోరారు. సర్వేద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు యాదయ్య, జగ్గారెడ్డి పాల్గొన్నారు.



తలకొండపల్లి: సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీడీఓ శ్రీకాంత్



కడ్తాల్: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుజాత



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటిలో..



ఆమనగల్లులో.. మండల ప్రత్యేకాధికారి ఆదిలక్ష్మి

కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య



కడ్తాల్: నిరసన వ్యక్తంచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

- నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్

కడ్తాల్: కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర ఉద్యోగులపై దాడులకు ఉసిగొల్పిన వారితో పాటు, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ముంతాజ్ డిమాండ్ చేశారు. అధికారిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని, ఇది హేయమైన చర్య అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల గ్రామం రైతులతో మాట్లాడేందుకు వచ్చిన కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ.. తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులు విధులు బహిష్కరించి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఇలాంటి దాడులతో ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. నిరసనలో ఆర్‌ఐ రాజు, వాహెద్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్‌లు రాధిక, విజేందర్, శ్రీకాంత్ ఉన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: వికారాబాద్ కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ.. రెవెన్యూ ఉద్యోగులు నిరసన వ్యక్తంచేశారు. ఒక జిల్లా అధికారి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా.. దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



తలకొండపల్లిలో..

పాలనను స్తంభింపచేస్తాం

అబ్దుల్లాపూర్‌మెట్: కలెక్టర్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేస్తారని, విధి నిర్వహణలో ఉన్న పాలనాధికారి ప్రతీక్ జైన్‌పై రైతుల ముసుగులో కొందరు దాడి చేశారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పాలనను స్తంభింపచేస్తామని హెచ్చరించారు.

రాయితీని వినియోగించుకోండి



బర్డ్ సమావేశంలో వెంకటేశ్ తదితరులు

ఆమనగల్లు: సహకార బ్యాంకులు ఇచ్చే రుణ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు అధికారులు సూచించినట్లు ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ తెలిపారు. సోమవారం ఆయన తమిళనాడు రాష్ట్రం మధురైలో జరిగిన బ్యాంకర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సమావేశంలో పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే కసిరెడ్డికి ఘన స్వాగతం



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: విదేశీ పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ మాడ్గుల మండల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ్మా, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, కొండల్ రెడ్డి, వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాల బిల్లులు సకాలంలో చెల్లించండి



డెయిరీ చైర్మన్ అమిత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

మాడ్గుల: పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని విజయ డెయిరీ మండల చైర్మన్ సాయిరెడ్డి కోరారు. సోమవారం ఆయన డెయిరీ డెవలప్‌మెంట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డిని నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో కలిసి విన్నవించారు. పాల బిల్లులు సకాలంలో రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. 15 రోజులకు ఒకసారి బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరినట్లు సాయిరెడ్డి తెలిపారు. దీనికి చైర్మన్ అమిత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, నాయకులు కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి



విద్యార్థులతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం కమ్మగూడ తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. చదువులో ప్రతిభ చూపిన బాలికలకు జ్ఞాపికలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, నాయకులు ధన్‌రాజ్ గౌడ్, వెంకటేశ్ యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధ్యానం విక్రయించండి

రూ.500 బోనస్ పొందండి: ఏడీ



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆదిలక్ష్మి

ఆమనగల్లు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ పొందాలని మండల వ్యవసాయ శాఖ ఏడీ ఆదిలక్ష్మి కోరారు. ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె సోమవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని, తాలు లేకుండా ధాన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఏఈఓ నిఖిత, సింగిల్‌విండో సీఈఓ దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ బాలాజీనగర్ కాలనీలో సోమవారం సీసీరోడ్డు పనులను మేయర్ చిగిరింత పారిజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఇబ్రహీంపట్నం: విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మల తొలగింపు, సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురునానక్ ఫీడర్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరాఫరాకు అంతరాయం కలగనుందని ఏడీఈ సీతారాం తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఇబ్రహీంపట్నంలోని కేవీతండా, బృందావన్‌కాలనీ, ఎంబీఆర్‌నగర్, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ మార్కెట్ తదితర ప్రాంతాల్లో సరఫరాను నిలిపివేయనున్నామని ఏడీఈ తెలిపారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ టాటా ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి సాయింత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని ఏఈ రాములు తెలిపారు. మన్నెగూడ గ్రామం, మేయిన్‌రోడ్, ఎస్ఎల్ఆర్ కాలనీ, దుర్గాంజనాద్రి కాలనీ, బృందావనం కాలనీ, సరిగమసిటీ, పగోడ ప్లాజా, విజేత ప్రాజెక్ట్స్, వైట్ ఫీల్డ్స్, అరుంధతి కాలనీ, సిరి టౌన్‌షిప్ 1,2, తిరుమల కాలనీ, హరిప్రణవ కాలనీలో సరఫరాకు సరఫరాలకు అంతరాయం కలగనుందన్నారు.

గుర్రంగూడ ఫీడర్ పరిధి..

గుర్రంగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పోస్టల్ కాలనీ, గోల్ఫ్‌ఫేజ్ కాలనీ, జక్కిడి సత్తిరెడ్డి కాలనీ, సావిత్రమ్మ కాలనీ, వేంకటేశ్వర కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, గాద్వి ఎన్‌క్లేవ్ ఫేజ్ 1,2, వినాయక నగర్, శ్రీకృష్ణ కాలనీ, పంచాయతిరాజ్ కాలనీ, బృందావనం కాలనీలో సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఆదిబట్లలో..

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల టౌన్ ఫీడర్ 11కేవీ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపు కారణంగా ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆదిబట్ల టౌన్, శ్రీచైతన్య స్కూల్, నారాయణ కళాశాల పరిసర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలగనుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



రైతులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్: అన్ని రకాల వడ్లను కొనుగోలు చేసి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. పార్టీ నాయకులు చక్రవర్తి గౌడ్, ధనుంజయ్ గౌడ్, రమేష్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సాయిగౌడ్, నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

ప్రభుత్వ బడులకు చేయూతనివ్వండి

మండల విద్యాధికారి హీర్యానాయక్



గ్రిల్స్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకరించాలని ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి హీర్యా నాయక్ కోరారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధి ఆదిబట్ల ప్రాథమిక పాఠశాలలో విదేశీ సంస్థకు చెందిన ఎగ్జిక్యూటివ్ షోరే సహకారంతో రూ.1.53 లక్షలతో రెండు తరగతి గదులకు గ్రిల్స్, గోడ, ఫ్లోరింగ్ ఏర్పాటు చేశారు. వీటిని సోమవారం ఎంఈఓ హీర్యా నాయక్, యూఎస్ఏ ఎస్ఎస్ఎస్ సంస్థ ప్రతినిధి షోరే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పేద పిల్లలు చదువుకునే బడులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావాల న్నారు. ప్రధానోపాధ్యాయుడు పరమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, టీసీఎస్ ప్రతినిధులు ప్రవీణ్‌వర్మ, సునీల్, నర్సింహరాజు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, చంద్రశేఖర్, రిటైర్డ్ ఎంఈఓ మహేందర్, ఉపాధ్యాయులు బాషయ్య, లక్ష్మీదేవి ఉన్నారు.

ఘనంగా సదర్ ఉత్సవాలు

కందుకూరు: మండల పరిధిలోని జబ్బార్‌గూడలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు ఎ.సతీశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దున్నపోతులతో విన్యాసాలు చేయించి ఆకట్టుకున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాడ్గుల: గురువులతో పూర్వవిద్యార్థులు

మాడ్గుల: మూడు దశాబ్దాల అనంతరం కలుసుకున్న బాల్యమిత్రులు పాఠశాల వేదికగా సందడి చేశారు. మండల పరిధి కోల్కులపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 1992–1993 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన నాటి విద్యార్థులు.. సోమవారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ కేరింతలు కొట్టారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, చంద్రకళ, రామనాథం, జగత్ రెడ్డి, సత్తయ్య, జగదీశ్వర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు కొత్త పాండు గౌడ్, వెంకటేశ్ గౌడ్, లక్ష్మయ్య, స్వప్న, మల్లమ్మ, శిరీష, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చింతపట్లలో..

యాచారం: పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. మండల పరిధి చింతపట్ల గ్రామం ఉన్నత పాఠశాలలో 2005–06 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన నాటి బాల్య మిత్రులు.. పాఠశాల వేదికగా సందడి చేశారు. ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం అనంతరం కలుసుకున్న బాల్య మిత్రులు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ కేరింతలు కొట్టారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు అంజిరెడ్డి, శోభారాణి, సత్తయ్య, నర్సింహ, యాదయ్య, రాజు, సరిత, పాండురంగారెడ్డి, లక్ష్మణ్, అంజయ్య, రాంమోహన్, గోవర్ధన్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు.



యాచారం: చింతపట్లలో..

కార్మిక వర్గాన్ని విడదీస్తున్న బీజేపీ

- ఉపాధిహామీకి నిధులు తగ్గిస్తున్న కేంద్రం
- పరిశ్రమల పేరిట భూములు గుంజుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- వీధిన పడుతున్న రైతు కుటుంబాలు
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేశ్



సదస్సులో మాట్లాడుతున్న బాలమల్లేశ్

ఇబ్రహీంపట్నం: మతోన్మాదంతో కార్మిక వర్గాన్ని బీజేపీ విడదీస్తుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. బాల మల్లేశ్ ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో సోమవారం ప్రజా సమస్యలు– పరిష్కార మార్గాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి కరువై ప్రజలు ఇబ్బంది పడుతుండగా.. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీకి నిధులు తగ్గించిందని విమర్శించారు. ఈ పథకాన్ని నీరు కార్చేందుకే నిధుల కేటాయింపులో వివక్ష చూపుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ, ఏవియేషన్‌ల పేరిట రైతుల భూములను గుంజుకొని, వారిని రోడ్డున పడేస్తుందని మండిపడ్డారు. జిల్లాలో పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ వ్యాపారంతో వ్యవసాయం తగ్గిపోయిందని, దీని వలన ప్రజలకు ఉపాధి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లాలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సదస్సులో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, జిల్లా అధ్యక్షుడు జంగయ్య, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నర్సింహ్మా, యాదయ్య, యాదిరెడ్డి, నీలమ్మ, నర్సింహ్మా, లక్ష్మయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థికి సన్మానం



రాజేందర్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

కడ్తాల్: జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రమావత్ రాజేందర్.. ఈ నెల 7నుంచి 9వ తేదీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ అండర్– 14 కబడ్డీ పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తరపున పాల్గొని, అత్యుత్తమ ప్రతిభతో జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం కడ్తాల్‌లోని విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ సత్యనారాయణ, జోనల్ సెక్రటరీ భీముడు, పీడీ అండ్ పీఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జంగయ్య, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం బాలరాజు, పీడీ మంజుల తదితరులు రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నయీమొద్దీన్, సీఆర్‌పీలు రతన్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: మొక్కలు నాటడం సామాజిక బాధ్యత, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధి మహేశ్వర మహాపిరమిడ్ పరిసరాల్లో ధ్యాన గురువు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ జయంతిని పురస్కరించుకుని, పిరమిడ్ ట్రస్ట్ సభ్యుడు రవికుమార్, చంద్రశేఖర్, నిర్మల, మాధవి, గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్ సతీశ్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి, భావితరాలకు బాసటగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రవాస భారతీయురాలు ఉమ, గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్లు రాజు, రాహుల్, రమేశ్, పిరమిడ్ ధ్యానులు తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వర పిరమిడ్ ఆవరణలో మొక్క నాటుతున్న లక్ష్మీనర్సింహారెడ్డి, ట్రస్ట్ సభ్యులు

క్లుప్తంగా

ఎమ్మెల్యే కసిరెడ్డికి ఘన స్వాగతం



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: విదేశీ పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ మాడ్గుల మండల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ్మ, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, కొండల్ రెడ్డి, వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాల బిల్లులు సకాలంలో చెల్లించండి



డెయిరీ చైర్మన్ అమిత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

మాడ్గుల: పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని విజయ డెయిరీ మండల చైర్మన్ సాయిరెడ్డి కోరారు. సోమవారం ఆయన డెయిరీ డెవలప్‌మెంట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డిని నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో కలిసి విన్నవించారు. పాల బిల్లులు సకాలంలో రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. 15 రోజులకు ఒకసారి బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరినట్లు సాయిరెడ్డి తెలిపారు. దీనికి చైర్మన్ అమిత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, నాయకులు కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి



విద్యార్థులతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం కమ్మగూడ తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. చదువులో ప్రతిభ చూపిన బాలికలకు జ్ఞాపికలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, నాయకులు ధన్‌రాజ్ గౌడ్, వెంకటేశ్ యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధ్యానం విక్రయించండి

రూ.500 బోనస్ పొందండి: ఏడీ



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆదిలక్ష్మి

ఆమనగల్లు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ పొందాలని మండల వ్యవసాయ శాఖ ఏడీ ఆదిలక్ష్మి కోరారు. ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె సోమవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని, తాలు లేకుండా ధాన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఏఈఓ నిఖిత, సింగిల్‌విండో సీఈఓ దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ బాలాజీనగర్ కాలనీలో సోమవారం సీసీరోడ్డు పనులను మేయర్ చిగిరింత పారిజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

కొనసాగుతున్న కులగణన



ఇబ్రహీంపట్నం: ముకునూరులో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్ చిత్రంలో జీపీ సెక్రటరి రాజ్‌కుమార్

- సమాచారం ఇచ్చేందుకు వెనుకాడుతున్న ప్రజలు
- పర్యవేక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలి
- ఎన్యుమరేటర్లకు సూచన

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో మూడో రోజు సోమవారం ప్రశాంతంగా జరిగింది. సర్వే ప్రక్రియను ఎప్పటికప్పుడు తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇదిలా ఉండగా.. కొన్ని కుటుంబాల యజమానులు ఎన్యుమరేటర్లకు సమాచారం ఇచ్చేందుకు నిరాకరించినట్లు సమాచారం. పట్నం మండలం 14 గ్రామాల్లో తొలి రోజు 290, రెండో రోజు 760, మూడో రోజు 709 ఇళ్లను సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు. పట్నం మున్సిపాలిటీలో మూడో రోజు 583 నివాసాల్లో ప్రక్రియ కొనసాగింది.

కడ్తాల్‌లో..

కడ్తాల్: కులగణన ముమ్మరంగా కొనసాగుతోంది. మండల పరిధి మైసిగండి, వాస్‌దేవ్‌పూర్, కర్కల్‌పహాడ్ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి, కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. సర్వే ప్రక్రియను ఎంపీడీఓ సుజాత పర్యవేక్షించారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: ఆమనగల్లు మండలంతో పాటు, మున్సిపాలిటీలో కులగణన చురుగ్గా కొనసాగుతోంది. కోనాపూర్‌లో సర్వే ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి ఆదిలక్ష్మి, మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారి వసంత పర్యవేక్షించారు.

దేశంలోనే ఆదర్శవంతమైన సర్వే

తలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) దేశంలోనే ఆదర్శవంతమైన సర్వేగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. తప్పులు లేకుండా సర్వేను నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. మూడో రోజైన సోమవారం మండల పరిధి పడకల్‌లో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీఓ శ్రీకాంత్‌లో కలిసి పరిశీలించారు. ఫారంలో ఏమైనా సందేహాలు ఉంటే.. నివృత్తి చేసుకొని పూరించాలని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి, సమగ్ర సమాచారం ఇవ్వాలని కోరారు. సర్వేద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు యాదయ్య, జగ్గారెడ్డి పాల్గొన్నారు.



తలకొండపల్లి: సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీడీఓ శ్రీకాంత్



కడ్తాల్: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుజాత



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటలో..



ఆమనగల్లులో.. మండల ప్రత్యేకాధికారి ఆదిలక్ష్మి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఇబ్రహీంపట్నం: విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మల తొలగింపు, సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురునానక్ ఫీడర్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరాఫరాకు అంతరాయం కలగనుందని ఏడీఈ సీతారాం తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఇబ్రహీంపట్నంలోని కేవీతండా, బృందావన్‌కాలనీ, ఎంబీఆర్‌నగర్, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ మార్కెట్ తదితర ప్రాంతాల్లో సరఫరాను నిలిపివేయనున్నామని ఏడీఈ తెలిపారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ టాటా ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి సాయింత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని ఏఈ రాములు తెలిపారు. మన్నెగూడ గ్రామం, మేయిన్‌రోడ్, ఎస్‌ఎల్‌ఆర్ కాలనీ, దుర్గాంజనాద్రి కాలనీ, బృందావనం కాలనీ, సరిగమసిటీ, పగోడ ప్లాజా, విజేత ప్రాజెక్ట్స్, వైట్ ఫీల్డ్, అరుంధతి కాలనీ, సిరి టౌన్‌షిప్ 1,2, తిరుమల కాలనీ, హరిప్రణవ కాలనీలో సరఫరాకు సరఫరాలకు అంతరాయం కలగనుందన్నారు.

గుర్రంగూడ ఫీడర్ పరిధి..

గుర్రంగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పోస్టల్ కాలనీ, గోల్డ్‌ఫేజ్ కాలనీ, జక్కిడి సత్తిరెడ్డి కాలనీ, సావిత్రమ్మ కాలనీ, వేంకటేశ్వర కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, గాద్వి ఎన్‌క్లేవ్ ఫేజ్ 1,2, వినాయక నగర్, శ్రీకృష్ణ కాలనీ, పంచాయతిరాజ్ కాలనీ, బృందావనం కాలనీలో సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఆదిబట్లలో..

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల టౌన్ ఫీడర్ 11కేవీ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపు కారణంగా ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆదిబట్ల టౌన్, శ్రీచైతన్య స్కూల్, నారాయణ కళాశాల పరిసర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలగనుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాడ్గుల: గురువులతో పూర్వవిద్యార్థులు

మాడ్గుల: మూడు దశాబ్దాల అనంతరం కలుసుకున్న బాల్యమిత్రులు పాఠశాల వేదికగా సందడి చేశారు. మండల పరిధి కోల్కులపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1992–1993 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన నాటి విద్యార్థులు.. సోమవారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ కేరింతలు కొట్టారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, చంద్రకళ, రామనాథం, జగత్ రెడ్డి, సత్తయ్య, జగదీశ్వర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు కొత్త పాండు గౌడ్, వెంకటేశ్ గౌడ్, లక్ష్మయ్య, స్వప్న, మల్లమ్మ, శిరీష, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చింతపట్లలో..

యాచారం: పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. మండల పరిధి చింతపట్ల గ్రామం ఉన్నత పాఠశాలలో 2005–06 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన నాటి బాల్య మిత్రులు.. పాఠశాల వేదికగా సందడి చేశారు. ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం అనంతరం కలుసుకున్న బాల్య మిత్రులు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ కేరింతలు కొట్టారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు అంజిరెడ్డి, శోభారాణి, సత్తయ్య, నర్సింహ, యాదయ్య, రాజు, సరిత, పాండురంగారెడ్డి, లక్ష్మణ్, అంజయ్య, రాంమోహన్, గోవర్ధన్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు.



యాచారం: చింతపట్లలో..

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



రైతులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్: అన్ని రకాల వడ్లను కొనుగోలు చేసి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. పార్టీ నాయకులు చక్రవర్తి గౌడ్, ధనుంజయ్ గౌడ్, రమేష్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సాయిగౌడ్, నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

ప్రభుత్వ బడులకు చేయూతనివ్వండి

మండల విద్యాధికారి హీర్యానాయక్



గ్రిల్స్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకరించాలని ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి హీర్యా నాయక్ కోరారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధి ఆదిబట్ల ప్రాథమిక పాఠశాలలో విదేశీ సంస్థకు చెందిన ఎగ్జిక్యూటివ్ షోరే సహకారంతో రూ.1.53 లక్షలతో రెండు తరగతి గదులకు గ్రిల్స్, గోడ, ఫ్లోరింగ్ ఏర్పాటు చేశారు. వీటిని సోమవారం ఎంఈఓ హీర్యా నాయక్, యూఎస్ఏ ఎస్ఎస్ఎస్ సంస్థ ప్రతినిధి షోరే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పేద పిల్లలు చదువుకునే బడులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావాల న్నారు. ప్రధానోపాధ్యాయుడు పరమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, టీసీఎస్ ప్రతినిధులు ప్రవీణ్‌వర్మ, సునీల్, నర్సింహరాజు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, చంద్రశేఖర్, రిటైర్డ్ ఎంఈఓ మహేందర్, ఉపాధ్యాయులు బాషయ్య, లక్ష్మీదేవి ఉన్నారు.

ఘనంగా సదర్ ఉత్సవాలు

కందుకూరు: మండల పరిధిలోని జబ్బార్‌గూడలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు ఎ.సతీశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దున్నపోతులతో విన్యాసాలు చేయించి ఆకట్టుకున్నారు.



కడ్తాల్: నిరసన వ్యక్తంచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య

- నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్

కడ్తాల్: కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర ఉద్యోగులపై దాడులకు ఉసిగొల్పిన వారితో పాటు, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ముంతాజ్ డిమాండ్ చేశారు. అధికారిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని, ఇది హేయమైన చర్య అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల గ్రామం రైతులతో మాట్లాడేందుకు వచ్చిన కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ.. తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులు విధులు బహిష్కరించి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఇలాంటి దాడులతో ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. నిరసనలో ఆర్ఐ రాజు, వాహెద్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్‌లు రాధిక, విజేందర్, శ్రీకాంత్ ఉన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: వికారాబాద్ కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ.. రెవెన్యూ ఉద్యోగులు నిరసన వ్యక్తంచేశారు. ఒక జిల్లా అధికారి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా.. దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



తలకొండపల్లిలో..

పాలనను స్తంభింపచేస్తాం

అబ్దుల్లాపూర్‌మెట్: కలెక్టర్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేస్తారని, విధి నిర్వహణలో ఉన్న పాలనాధికారి ప్రతీక్ జైన్‌పై రైతుల ముసుగులో కొందరు దాడి చేశారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పాలనను స్తంభింపచేస్తామని హెచ్చరించారు.



బర్డ్ సమావేశంలో వెంకటేశ్ తదితరులు

రాయితీని వినియోగించుకోండి

ఆమనగల్లు: సహకార బ్యాంకులు ఇచ్చే రుణ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు అధికారులు సూచించినట్లు ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ తెలిపారు. సోమవారం ఆయన తమిళనాడు రాష్ట్రం మధురైలో జరిగిన బ్యాంకర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సమావేశంలో పాల్గొన్నారు.

కార్మిక వర్గాన్ని విడదీస్తున్న బీజేపీ

- ఉపాధిహామీకి నిధులు తగ్గిస్తున్న కేంద్రం
- పరిశ్రమల పేరిట భూములు గుంజుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- వీధిన పడుతున్న రైతు కుటుంబాలు
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేశ్



సదస్సులో మాట్లాడుతున్న బాలమల్లేశ్

ఇబ్రహీంపట్నం: మతోన్మాదంతో కార్మిక వర్గాన్ని బీజేపీ విడదీస్తుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. బాల మల్లేశ్ ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో సోమవారం ప్రజా సమస్యలు– పరిష్కార మార్గాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి కరువై ప్రజలు ఇబ్బంది పడుతుండగా.. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీకి నిధులు తగ్గించిందని విమర్శించారు. ఈ పథకాన్ని నీరు కార్చేందుకే నిధుల కేటాయింపులో వివక్ష చూపుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ, ఏవియేషన్‌ల పేరిట రైతుల భూములను గుంజుకొని, వారిని రోడ్డున పడేస్తుందని మండిపడ్డారు. జిల్లాలో పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ వ్యాపారంతో వ్యవసాయం తగ్గిపోయిందని, దీని వలన ప్రజలకు ఉపాధి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లాలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సదస్సులో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, జిల్లా అధ్యక్షుడు జంగయ్య, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నర్సింహ్మ, యాదయ్య, యాదిరెడ్డి, నీలమ్మ, నర్సింహ్మ, లక్ష్మయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థికి సన్మానం



రాజేందర్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

కడ్తాల్: జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రమావత్ రాజేందర్.. ఈ నెల 7నుంచి 9వ తేదీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ అండర్– 14 కబడ్డీ పోటీల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తరఫున పాల్గొని, అత్యుత్తమ ప్రతిభతో జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం కడ్తాల్‌లోని విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ సత్యనారాయణ, జోనల్ సెక్రటరీ భీముడు, పీడీ అండ్ పీఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జంగయ్య, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం బాలరాజు, పీడీ మంజుల తదితరులు రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నయీమొద్దీన్, సీఆర్‌పీలు రతన్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: మొక్కలు నాటడం సామాజిక బాధ్యత, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధి మహేశ్వర మహాపిరమిడ్ పరిసరాల్లో ధ్యాన గురువు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ జయంతిని పురస్కరించుకుని, పిరమిడ్ ట్రస్ట్ సభ్యుడు రవికుమార్, చంద్రశేఖర్, నిర్మల, మాధవి, గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్ సతీశ్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి, భావితరాలకు బాసటగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రవాస భారతీయురాలు ఉమ, గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్లు రాజు, రాహుల్, రమేశ్, పిరమిడ్ ధ్యానులు తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వర పిరమిడ్ ఆవరణలో మొక్క నాటుతున్న లక్ష్మీనర్సింహారెడ్డి, ట్రస్ట్ సభ్యులు